## సదర్ యాదవుల ఐక్యతకు ప్రతీక



సైదాబాద్ యాదవ సంఘం సదర్ మేళాలో పాల్గొన్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం

సైదాబాద్, నవంబర్ 14 : పాతనగరంలోని సైదాబాద్‌లో జరిగే యాదవ సదర్ మేళాకు విశిష్టత ఉందని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం అన్నారు. సైదాబాద్ యాదవ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సైదాబాద్ ప్రధాన రహదారిపై నిర్వహించిన సదర్‌కు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాదవ సోదరుల ఆరాధ్య దైవమైన శ్రీకృష్ణుడికి తొలి పూజలు చేసి, పశు పోషణపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ప్రజలందరూ తమ జంతువులను పూజించి సదర్ పాల్గొనటం ఆనవాయితీగా వస్తుందన్నారు. కుల, మతాలకు అతీతంగా సదర్ జరుపుకుంటూ మతసామరస్యాన్ని పాటిస్తున్నారన్నారు. అఖిల భారత యాదవ మహాసభ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మైల్‌కోల్ మహేందర్ యాదవ్ మాట్లాడుతూ.. సదర్ సోదర భావం, ఐక్యత పెంచటానికి దోహదపడుతాయన్నారు. మలక్‌పేట, యాకుత్‌పుర నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులు తీగల అజిత్ రెడ్డి, సామ సుందర్ రెడ్డి, వీరేందర్ యాదవ్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర నాయకులు చింతల రవీంద్రనాథ్ యాదవ్, ఐలబోయిన రమేశ్ యాదవ్, గొర్ల యశ్వంత్ యాదవ్, మారబోయిన విజయ్ యాదవ్, బత్తుల మహేందర్ యాదవ్, నేతుల శ్రీశైలం యాదవ్, గడ్డం కృష్ణయాదవ్, మధుసూదన్ యాదవ్, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు కన్నె ఉమారవేశ్ యాదవ్, బొంతు శ్రీదేవి యాదవ్, వనం సంగీతయాదవ్, అమృతయాదవ్, రాజేందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ గొర్ల వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు.



యాదవ సదర్ పాల్గొన్న దున్నల యజమానులకు జ్ఞాపికలను అందజేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి

# బీఆర్ఎస్ ప్రచారానికి విశేషస్పందన



సైదాబాద్ ప్రధాన రహదారిపై పూల దుకాణంలో బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని మహిళను అడుగుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు స్వర్ణలతారెడ్డి, సునరితారెడ్డి



ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి అజిత్‌రెడ్డి

సైదాబాద్, నవంబర్ 14 : సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్ రెడ్డి అన్నారు. మంగళవారం సైదాబాద్ డివిజన్‌లో పరిధిలోని పలు కాలనీలు, బస్తీల్లో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అజిత్ రెడ్డి మాట్లాడుతూ.. మన పథకాలను అనేక రాష్ట్రాల అధికారులు, నాయకులు ప్రశంసిస్తున్నారన్నారు. రెడ్డిబస్తీలో పాదయాత్ర మొదలు పెట్టి చేపల మార్కెట్, పల్లవి థియేటర్, మూడు గుళ్లు, పూసలబస్తీ, హరిజన బస్తీ, ఏకలవ్యనగర్, కుర్మబస్తీ, మాలబస్తీ, ఎరుకల బస్తీ, జీవన్‌జ్యోతి సంగం ప్రాంతాల్లో పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సైదాబాద్, మూసారాంబాగ్ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి స్వర్ణలతారెడ్డి, తీగల సునరితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొరుడు భూమేశ్వర్, మాజీ డైరెక్టర్ తుమ్మల పల్లి రవీందర్ రెడ్డి, ఫైబర్ టెల్ బీఎన్ రాజు, సైదాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు పగిళ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ ఠాకూర్, పరమేశ్ ముదిరాజ్, రఘునందన్ రెడ్డి, దేవసారి కృష్ణ, కావేటి ధర్మరాజ్,గడ్డం నందు, నునీత్ పత్తి పాల్గొన్నారు.

### యాకుత్‌పురలో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం

యాకుత్‌పురలో గులాబీ జెండా ఎగురవేయటం ఖాయమని బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అన్నారు. మంగళవారం గౌలిపుర డివిజన్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాతనగరంపై ప్రత్యేక దృష్టిసారించి అనేక విధాలుగా అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మెట్రో రైలు నిర్మాణ పనులను పూర్తి అవుతుందన్నారు. మైనార్టీలకు ఏ ప్ర భుత్వం చేయని విధంగా పథకాలను ప్రవేశపెట్టిందని, మై నార్టీ పేదలు సద్వినియోగం చేసుకున్నారన్నారు. బీఆర్ఎస్ హయంలోనే పాత నగరంలో ఊహించని విధంగా అభివృద్ధి జ రిగిందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, మెట్టు భాస్కర్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.



గౌలిపుర డివిజన్ పరిధిలో ప్రచారంలో పాల్గొన్న యాకుత్‌పుర బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డి

## మరొకసారి గెలిపించండి



మలక్‌పేట సమగ్రాభివృద్ధికి కృషి చేశామని ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి అహ్మద్ బలాల అన్నారు. మంగళవారం ఆజంపుర డివిజన్‌లో ముస్లిం మెటర్నిటీ దవాఖాన, చౌకండీ సమీప ప్రాంతాలు, కట్టెలగూడ మదర్సా, కట్టెలగూడ మార్కెట్, బక్రా గల్లీ, చుంటీ,ఆ మసీదు, షర్ఫియా మసీదు, గోల్ శ్మశాన వాటిక రోడ్డు సమీప ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. బలాల మాట్లాడుతూ.. మరోసారి గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు. ప్రజలకు గతంలో మాదిరిగా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఎస్.ఎం.అబ్రార్, అలీం పాల్గొన్నారు. **- చాదర్‌ఘాట్, నవంబర్ 14**

## బాలల హక్కులపై అవగాహన కల్పించాలి




బాలల దినోత్సవాన్ని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాలల సంక్షేమం, సంస్కరణల, వీధి బాల ల సంక్షేమ శాఖ జువైనల్ అబ్జర్వేషన్ హోంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ అథారిటీ జడ్జి రాధిక జైస్వాల్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ..చిన్నారుల హక్కుల భంగం కలిగించకుండా వారిలో చైతన్యం కలిగించే విధంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో చీఫ్ ప్రొబేషన్ సూపరింటెండెంట్ చార్వాక్, స్టేట్ ఆఫ్టర్ కేర్ హోం సూపరింటెండెంట్ ఎ. నవీన్‌కుమార్, అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ సయ్యద్ అఫ్జల్ షాహలీ, సిబ్బంది పాల్గొన్నారు. **- సైదాబాద్, నవంబర్ 14**



బాలల దినోత్సవాన్ని టీఎంఆర్ఎస్ సైదాబాద్ బాయ్స్-1 స్కూల్‌లో ప్రిన్సిపాల్ కె.విద్యాసాగర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కో -ఆర్డినేటర్ పి.నర్మద, షేక్ మునీర్, లక్ష్మి , స్వాతి, కల్యాణి, ఆర్.కె.రెడ్డి, శ్రీను, హరీశ్, సునీత, గౌసుద్దీన్ పాల్గొన్నారు. **- చాదర్‌ఘాట్, నవంబర్ 14**



ఏక్త జనశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారులతో అధ్యక్షుడు రాజేశ్ యాదవ్

## పాత మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్ సస్పెండ్

మలక్‌పేట, నవంబర్ 14 : పాత మలక్‌పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ షకీల్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. పార్టీ మలక్‌పేట నియోజకవర్గ అభ్యర్థి నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకుండా పార్టీ, అభ్యర్థికి నష్టం వాటిల్లే విధంగా పార్టీకి చెందిన వాట్సాప్ గ్రూపుల్లో పోస్టులు, మేస్సేజ్‌లు పెడుతుండటంతో డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకుడు, డివిజన్ మాజీ అధ్యక్షుడు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, ఓబీసీ గ్రేటర్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చౌకి రవికుమార్ పటేల్, జాఫర్ ఇక్బాల్, బాబు శ్రీనివాస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి షేక్ అక్బర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో అతడు హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సమీరుల్లా, పార్టీ నాయకత్వానికి ఫిర్యాదు చేశారు. వారి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్ష పదవి నుంచి అతన్ని సస్పెండ్ చేశారని డివిజన్ మాజీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన తీర్మాణ ప్రతిని జిల్లా అధ్యక్షుడికి పంపించామన్నారు.

## నేటి నుంచి స్వర్ణోత్సవ సదస్సు

వ్యవసాయ యూనివర్సిటీ, నవంబర్ 14 : నేటి నుంచి నాల్గు రోజుల పాటు రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలోని ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సదస్సు జరుగనుంది. మనం మరింత బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (పీపీఏఐ) చైర్మన్ , సీనియర్ శాస్త్రవేత్త డా.బి. శరత్‌బాబు తెలిపారు. ఈ సదస్సుకు 500 మంది ప్రముఖ జాతీయ , అంతర్జాతీయ శాస్త్రవేత్తలు, భారత వ్యవసాయ పరిశోధన మండలి, మొక్కల సంరక్షణ ,ఉద్యాన వన యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొని పలు సూచనలు చేయన్నారు.

## సమస్యలను పరిష్కరించాలి

బండ్లగూడ, నవంబర్ 14 : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఆయన జలమండలి అధికారులు, విద్యుత్ అధికారులతో కలి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అనేక బస్తీలలో తాగునీటి పైపులైన్ లీకేజీలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో డీఈ యాదయ్య, ఏఈ రాజీవ్, విద్యుత్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

## కొట్టినందుకు రెండు రోజుల జైలు

చాదర్‌ఘాట్, నవంబర్ 14 : బూతులు తిట్టి, చేతులతో కొట్టిన కేసులో వ్యక్తికి రెండు రోజుల జైలు విధిస్తూ ఆరవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారని చాదర్‌ఘాట్ ఎస్సై బి.శ్రీనివాసులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం .. మలక్‌పేట మార్కెట్‌లో పనిచేసే మల్లేశ్‌ను ఈ నెల 7న సాయినాథ్ యాదగిరి పరుషపదజాలంతో దూషించారు. పనికి ఎందుకు రావడం లేదని బూతులు తిట్టారు. అదే విధంగా చేతులతో కొట్టాడు. దీంతో బాధితుడు మల్లేశ్ ఫిర్యాదు మేరకు చాదర్‌ఘాట్ పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఇందులో భాగంగా ఆరవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని ఐఓ బి.శ్రీనివాసులు తెలిపారు.